ఇంటి దొంగను
ఈశ్వరుడైన పట్టుకోలేడు

- నార్కోటిక్ డిపార్ట్ మెంట్ కేసుతో కామారెడ్డి ఘటన వెలుగులోకి....
- 30 కిలోల నిషేదిత అల్పజోలూం విలువ రూ.3 కోట్లు..
- సమాచారం లేదన్న కామారెడ్డి ఎక్సైజ్ శాఖ...

కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25 (వాయిస్ టుడే) ఉత్తమ జిల్లాకు ఆ ప్రతిష్టపాలు, ఇంటి దొంగను, ఈశ్వరుడైన పట్టుకోలేడు, కామారెడ్డి ఎక్సైజ్ శాఖలో ఆ నలుగురు ఉద్యోగులుతొ కామారెడ్డి కి అప్రతిష్ట పాలు, స్టేషన్ కానిస్టేబుల్ దొడ్డి దారిన అల్పాజోలుం సరఫరా...? ఇంత జరిగిన జిల్లా ఆప్కారి శాఖ అధికారులకు సమాచారం లేదంటే, నమ్మశక్యంగా లేదు...? హైదరాబాద్ శాఖ అధికారులు పట్టుకొని విచారించి రిమాండ్ కు పంపించిన జిల్లా శాఖకు సమాచారం లేదంటే వారి పనితీరు పై పలు అనుమానాలు....? హైదరాబాద్ షాద్ నగర్ పోలిస్ స్టేషన్‌లో నమోదైన కేసు మూలాలు కామారెడ్డిలో కదులుతున్నాయి.షాద్ నగర్ పీఎస్ పరిధిలో పట్టుబడిన 30 కిలోల నిషేదిత అల్పజోలూం విలువ రూ.3 కోట్లు ఉండటంతో నార్కోటిక్ డిపార్ట్ మెంట్ వారు ఈ కేసును ప్రతిష్టత్మకంగా తీసుకుని విచారిస్తున్నారు.ఈ కేసులో కామారెడ్డి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో పని చేస్తున్న కానిస్టెబుల్ రమేష్ యాదవ్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తుండటంతో కేసు తీగ అక్కడ లాగితే డోంక కామారెడ్డి ఎక్సైజ్ శాఖలో కదులుతుంది.కామారెడ్డి పట్టనానికి చెందిన ఓక కల్లు మూస్తేదారు, నాగిరెడ్డి పేట్ మండలంలోని ఓక గ్రామానికి చెందిన మరోకరిని నార్కోటిక్ డిపార్ట్ మెంట్ వారు అదుపులోకి తీసుకోవడంతో ఈ కేసులో మరి కోందరి ప్రమేయాలు వెలుగు లొకి రానున్నాయి. కల్తీ కళ్ళు కు మూలం నిషేదిత అల్పజోలూం , కల్తీకల్లు సేవించిన వారు అనారోగ్య కారణాలతో ఆసుపత్రి ఫాలు అవుతున్నారు. అమాయకులను ఆశలుగా చేసుకున్న అక్రమ మార్కులు, వీళ్లలో ప్రభుత్వ జీతం తీసుకుంటూ చీకటి వ్యాపారం చేయడం, పైగా ఒకే చోట అనేక సంవత్సరాలుగా ఉండడం, రాజకీయాలు, ఉన్నతాధికారులు అండదండలతో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో కామారెడ్డి రైల్వే స్టేషన్లో గంజాయి, తదితర నిషేధిత మత్తు పదార్థాలను పట్టుకున్నారు.

కొనసాగుతున్న రాష్ట్రస్థాయి బాలికల
అండర్- 17 క్రికెట్ పోటీలు

అశ్వాపురం, డిసెంబర్ 25 : (వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీ హోమి బాబా క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పాఠశాలల బాలికల అండర్- 17 క్రికెట్ పోటీలు మూడవ రోజు ఉత్సాహంగా కొనసాగాయి. సోమవారం ఖమ్మం, కరీంనగర్ జట్ల మధ్య మొదటి మ్యాచ్ జరగగా ఈ మ్యాచ్ లో ఖమ్మం జట్టు 15 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 203 పరుగులు సాధించింది. ఖమ్మం జట్టులో అనన్య 51 పరుగులు, పి వైష్ణవి రత్న 50 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. అనంతరం బ్యాటింగ్ చేసిన కరీంనగర్ జట్టు 15 ఓవర్లు మూసేసరికి మూడు వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేసి ఓటమిపాలైంది.

రెండో మ్యాచ్ మహబూబ్ నగర్, మెదక్ జట్ల మధ్య జరగగా మొదట బ్యాటింగ్ చేసిన మహబూబ్ నగర్ జట్టు 92 పరుగులు సాధించింది. ఈ మ్యాచ్ లో ఇందు అత్యధికంగా 38 పరుగులు సాధించింది. 93 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన మెదక్ జట్టు70 పరుగులు చేసి ఓటమిపాలైంది.

రంగారెడ్డి, నల్గొండ జట్ల మధ్య జరిగిన మూడో మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన రంగారెడ్డి జట్టు 12 ఓవర్లలో 74 పరుగులు చేసింది. 75 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన నల్గొండ జట్టు నిర్ణీత ఓవర్లలో 31 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు.

రంగారెడ్డి జట్టులో ధృతి అత్యధికంగా 27 పరుగులు సాధించి రంగారెడ్డి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. నాలుగో మ్యాచ్ మహబూబ్ నగర్, అదిలాబాద్ జట్ల మధ్య జరగగా మహబూబ్ నగర్ జట్టు 15 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 157 పరుగులు సాధించింది. 157 పరుగుల లక్ష్యసాధనలో అదిలాబాద్ జట్టు 15 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 50 పరుగులు చేసి ఓటమిపాలైంది. ఈ పోటీలలో ఖమ్మం, నిజాంబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జట్లు సెమి ఫైనల్ కు చేరాయి. ఈ క్రీడా పోటీలలో జిల్లా పాఠశాలల క్రీడా సమైక్య సెక్రెటరీ స్టెల్లా ప్రేమ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అనిల్ కుమార్, వీరన్న, ఆదినారాయణ, శ్రీనివాస్, నరేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి జయంతి సందర్భంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు

అశ్వాపురం, డిసెంబర్ 25: (వాయిస్ టుడే) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు తాటిపాయల ఐలయ్య ఆధ్వర్యంలో సోమవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సీతారాంపురం గ్రామంలోని మానవీయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ లను అందజేశారు .ఈ సందర్భంగా తాటిపాయల ఐలయ్య మాట్లాడుతూ కేవలం రెండు ఎంపీ సీట్లు ఉన్న బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి అని కొనియాడారు. గ్రామాలను అనుసంధానం చేసేందుకు గ్రామ సడక్ యోజన, చిన్నపిల్లలకు మంచి విద్యను అందించేందుకు సర్వ శిక్ష అభియాన్, నదుల అనుసంధానం లాంటి అనేక సంస్కరణలతో దేశాభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. అవినీతికి ఇష్టపడకుండా ఒక ఓటు తేడాతో ఓడిపోవడానికి సిద్ధపడి అధికారాన్ని తృణప్రాయంగా వదిలివేసిన నీతివంతమైన గొప్ప రాజకీయ నాయకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు తదితరులు పాల్గొన్నారు.

చర్చిలలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 25: క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా, ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ. ఈరోజు సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం తో పాటు పలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు క్రైస్తవులు. క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా, ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ. ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న క్రిస్మస్‌ను క్రైస్తవులు జరుపుకుంటారు. లోక రక్షకుడిగా అవతరించిన యేసుక్రీస్తు పుట్టుక క్రిస్మస్ పండుగను ప్రపంచంలోని దాదాపు కోట్ల మంది ప్రజలు జరుపుకుంటారు. క్రిస్మస్ అనేది ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న ఏసుక్రీస్తు పుట్టిన రోజున జరుపుకునే అత్యంత ప్రజాదరణ పొందిన క్రైస్తవ పండుగ. ఇది .. క్రైస్తవులకు అతి ముఖ్యమైన పండుగలు అందులో క్రిస్మస్ అతి పెద్ద పండుగ. "క్రిస్మస్" అంటే క్రీస్తును ఆరాధించడం అని అన్నారు. క్రిస్టమస్ ను పురస్కరించుకొని పలు చర్చిలలో ఫాస్టర్ లు క్రీస్తు బోధనలు వినిపించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పలువురు యేసు క్రీస్తు గానాలు ఆలకించారు.

అత్యంత వైభవంగా ప్రారంభమైన 43 వ దత్త జయంతి ఉత్సవాలు

తెలంగాణలో నే స్వయంభూ గ వెలసిన ఏకైక దత్త త్రేయ ఆలయం

భక్తుల సౌకర్యార్థం కోసం రెండు బోట్లను ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 25 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వరదవెల్లి లో గుట్టపై స్వయంబుగా వెలసిన దత్తాత్రేయుని 43 వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి.

మూడు రోజులపాటు జరిగే దత్త జయంతి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గుట్ట పైకి వెళ్లేందుకు నిర్వాహకులు రెండు బోట్లను ఏర్పాటు చేయగా వేములవాడ రూరల్ సి ఐ కృష్ణ కుమార్ అధ్వర్యంలో లో బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం గుట్టపై వేద పండితులు మొదటిరోజు పలు పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రత్నాకర్ శర్మ మాట్లాడుతూ దత్తాత్రేయగుట్టపై గత 400 ఏళ్ల క్రితం స్వయంగా వెలిచారని 41 సంవత్సరాల నుండి గుట్టపై దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు .గుట్ట జలాశయంలో మునిగి ఉండడంతో కేవలం జయంతి ఉత్సవాలకు గుట్ట పైకి రావడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో మొదటి రోజు అఖండ దీపారాధన ,కలశ స్థాపన, ఏకాదశ రుద్రాభిషేకములు ,హారతి కార్యక్రమం,రెండవ రోజు మంగళవారం అభిషేకాలు దత్త స్వామి జయంతి సందర్భంగా సామూహిక సత్య దత్త వ్రతములు ,గురుపూజ ,హారతి, బజన కార్యక్రమాలు ఉంటాయని, మూడోరోజు బుధవారం అభిషేకములు ,సత్య దత్త వ్రతాలు, హారతి, భజన కార్యక్రమాలు ఉంటాయని మూడు రోజుల పాటు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.మొదటి పలువురు ప్రముఖులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దత్త త్రేయున్ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో
అగ్లీ స్టోరీ

నందు, అవికా గోర్ జంటగా నటిస్తున్న చిత్రం 'అగ్లీ స్టోరీ'. ప్రణవ స్వరూప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను ఇటీవల విడుదల చేశారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ఊహల్లోని ప్రేమ నిజ జీవితంలో ఉండదనే థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం.ప్రేమ తాలూకు యువతీయువకుల ఆలోచనలను వాస్తవిక కోణంలో ఆవిష్కరిస్తుంది. నందు పాత్రతో నేటి యువత బాగా కనెక్ట్ అవుతారు. ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన లభిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో టీజర్, ట్రైలర్‌ను విడుదల చేస్తాం' అన్నారు. రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా, ప్రజ్ఞా నయన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: శ్రీసాయికుమార్ దారా, సంగీతం: శ్రవణ్ భరద్వాజ్, సాహిత్యం: భాస్కరభట్ల, వరికుప్పల యాదగిరి, కడలి, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: ప్రణవ స్వరూప్.

ముస్తాబవుతున్న
గుంటూరు కారం

మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'గుంటూరు కారం' చిత్రం నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఇటీవల విడుదల చేసిన పాటలకు అద్భుతమైన స్పందన లభించింది. ప్రస్తుతం ఈ సినిమా తుదిదశ చిత్రీకరణలో ఉంది. హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో నాయకానాయికలపై రొమాంటిక్ గీతాన్ని తెరకెక్కిస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ పాట చిత్రీకరణను పూర్తి చేయబోతున్నారు. దీంతో సినిమా షూటింగ్ మొత్తం పూర్తయినట్లేనని చిత్రబృందం తెలిపింది. శ్రీలీల, మీనాక్షి చౌదరి, ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, జగపతిబాబు, జయరాం తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకురానుంది.

ఆయనతో పోటీపడి నటించా : ప్రియాంక...

అందంగా ఉండేవాళ్లకు అభినయకౌశలం ఉండాలని లేదు. కానీ.. ప్రియాంకకు రెండూ మెండుగా ఉన్నాయి. అందుకే సదరన్ సినిమాలో దూసుకుపోతున్నది ప్రియాంక. తమిళంలో అయితే చేతినిండా సినిమాలే. తెలుగులో పవన్‌కల్యాణ్ 'ఓజీ'లో ప్రియాంకే కథానాయిక. ప్రస్తుతం తాను తమిళంలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కెప్టెన్ మిల్లర్'. ఈ సినిమాలో తొలిసారి డీ గ్లామరైజ్డ్ కేరక్టర్ చేస్తున్నది ప్రియాంక.

ఈ పాత్ర గురించి ఆమె ఓ ఇంటర్‌వ్యూలో మాట్లాడుతూ 'ఇది పెక్యులర్ సబ్జెక్ట్. ఈ కథలో ఉన్న ప్రతి పాత్రా వైవిధ్యమైనదే. అన్ని పాత్రలూ ఛాలెంజింగ్ రోల్సే. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ ఎంతో రీసెర్చ్ చేసి తయారు చేసుకున్న కథ ఇది. మూడేళ్ల క్రితమే ఈ కథ రెడీ చేశారాయన. ఓ విధంగా ఆ కథే పాత్రధారులను ఎంపిక చేసుకుంది అనాలి. అందరూ సరిగ్గా సెట్ అయిపోయారు. ముఖ్యంగా ధనుష్‌సార్. ఇందులో ఆయన నట విశ్వరూపాన్ని చూస్తారు. ఆయనతో పోటీపడి నటించే పాత్ర నాది. నా కెరీర్‌లో నిలిచిపోయే పాత్ర అని చెప్పొచ్చు.' అని ఉద్వేగంగా చెప్పుకొచ్చింది ప్రియాంక అరుళ్‌మోహన్.